# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ :: యదాద్రి-భువనగిరి

## ఒంటరి మహిళల పింఛనులు- సూచనలు

➢ **ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు**

1. జి. వో. యం.యస్ నెం.27, తేది 2-5-2017 పంచాయితీరాజ్ /గ్రామీణాభివృద్ధి ( ఆర్.డి) శాఖ గారి ఉత్తర్వులు.
2. ప్రభుత్వ మెమో నెం.12845/ఆర్.డి/ఎ1/2017.తేది.02.05.2017.

➢ **అర్హతలు:**

| క్రమ సంఖ్య | మహిళా కేటగిరి | వివరణ |
|---|---|---|
| 1. | ఒంటరి మహిళ | 1) వివాహము అయిన మహిళః<br>18 ఏళ్ళు నిండి ఏడాదికి పైగా భర్త నుండి దూరంగా ఉన్న లేదా భర్త విడిచి పెట్టిన వివాహిత మహిళలు అర్హులు.<br>2) అవివాహిత మహిళః<br>గ్రామాలలో 30 సంవత్సరములు, పట్టణములలో 35 సంవత్సరములు పైబడి వివాహము కాని మహిళలు అర్హులు. |

➢ ఒంటరి మహిళలకు కుటుంబ సంవత్సరాదాయం ప్రభుత్వ ఉత్తరుల నెం.23, తేది 25-11-2014 పం.రా./గ్రా.శాఖ ప్రకారంమ గ్రామాలలో అయితే రూ.1.50 లక్షలు పట్టణాలలో అయితే రూ.2.00 లక్షల అదాయం కంటే తక్కువ కలిగినవారికి మాత్రమే ఇట్టి పింఛను సౌకర్యము వర్తిస్తుంది.

➢ ఒంటరి మహిళల వయస్సు 65 సంవతసరములు పైబడి ఉంటే వారికి వృద్ధాప్య పింఛను అసరా పథకము క్రింద వర్తిస్తుంది.

➢ ఇదివరకు ఏ ఇతర ఆసరా పొందుతున్న వారు ఈ పింఛను సౌకర్యమునకు అనర్హులు.

➢ ప్రభుత్వ మరియు ప్రైవేట్ సెక్టారులలో పింఛను పొందుచున్న వారు పింఛను సౌకర్యమునకు అనర్హులు.

➢ ఒంటరి మహిళలు తిరిగి వివాహము జరిగినా, శాశ్వత ఉపాధి లేదా ఆర్థిక సుస్థిరత లభించినా సాయం నిలిచిపోతుంది.

➢ ఒంటరి మహిళల స్థితిగతి పై ప్రతి 3 నెలలకొకసారి యం.పి.డి..ఓ లు / మున్సిపల్ కమీషనర్లు అరా తీయాలి.

➢ తేది.05.05.2017 మరియు 06.05.2017 తారీఖులలో అందరు ప్రజా ప్రతినిధుల సమక్షములో ఒక స్పెషల్ మీటింగ్/స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్‌ను ఏర్పాటు చేయాలి.

- ప్రతి మండలములలో గల జిల్లా స్థాయి అధికారి అయిన మండల కో-ఆర్డినేటర్ అధికారులతో ప్రోగ్రామును సమీక్షించుట మరియు 10% మొత్తము వెరిఫికేషన్ చేయాలి.
- ప్రతి గ్రామములో డప్పు మరియు మైకుల ద్వారా ప్రజలందరికి తెలియపర్చాలి.

**ఎంపిక విధానముః**

- అర్హులు తమ ఫోటోతో కూడిన దరఖాస్తుకు ఆధార్ లేదా ఓటర్ కార్డు/ బర్త్ సర్టిఫికెట్ లేదా స్కూల్ లీవింగ్(టి.సి) సర్టిఫికెట్, ఎస్.ఎస్.సి ధృవీకరణా పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము లేదా ఫుడ్ సెక్యురిటీ కార్డు (రేషన్ కార్డు ) వంటివి జతచేసి వాటిని వారు ఏ ఏ గ్రామలలో/పట్టణములలోని వార్డులలో నివసిస్తున్నారో ఆ గ్రామాలలోని పంచాయితీ కార్యదర్శి / బిల్లు కలెక్టర్‌కు అందచేయాలి.
- సెక్ డాటా/ఎస్.కె.ఎస్ డాటా/అంత్యోదయా కార్డ్‌ను ప్రామానికంగా తీసుకోవాలి.అలాగే ఎయిడ్స్ బాధితుల కార్డ్, ఆధార్ కార్డ్,ఓటర్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ ప్రామానికంగా తీసుకోవాలి.
- దరఖాస్తులను ఒక రిజిష్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయవలెను..

**అతి ముఖ్యం:-**

- డిసిగ్నేటెడ్ అధికారులను మరియు సూపర్ వైజరీ అధికారులను తహశీల్దార్‌లు మరియు మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు ప్రతిపాదించగా రెవెన్యూ డివిజనల్ అధికారులు నియమించాలి.
- **డిసిగ్నేటెడ్ అధికారులుగా ఈ క్రింది వారిని నియమించవచ్చును.**
  1. పంచాయితీ సెక్రటరీలు.
  2. గ్రామ రెవెన్యూ అధికారులు.
  3. అంగన్‌వాడి సూపర్‌వైజర్లు.
  4. సి.సిలు-సెర్ప్ (ధాన్యం కొనుగోలులో ఉన్నవారిని మినహాయించి.)
  5. బిల్ కలెక్టర్లు.
  6. జూనియర్ అసిస్టెంట్‌లు మరియు సీనియర్ అసిస్టెంట్‌లు అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది.
  7. మండల సాక్షర భారతి కో-ఆర్డినేటర్లు మొదలైన వారు.(అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ మరియు ఎనిమల్ అస్బండరీ మినహాయించి.)
- **పర్యవేక్షణ అధికారులు:- (3,4)గ్రామాలకు కలిపి ఈ క్రింది వారిని నియమించవచ్చును.**
  1. ఉప తహశీల్దారులు
  2. ఇ.ఓ.పి.ఆర్.డిలు
  3. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు
  4. యం.పి.డి.ఒ కార్యాలయ సూపరింటెండెంట్‌లు